రైతు ఆత్మహత్యపై సమగ్ర విచారణకు సిఎం ఆదేశం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఖమ్మం జిల్లా చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన రైతు బోజడ్ల ప్రభాకర్ ఆత్మహత్య ఘటనపై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. దీనిపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తమ కుటుంబానికి చెందిన భూమిని పలువురు ఆక్రమించుకుని ధ్వంసం చేశారని రెవెన్యూ, పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదనీ, తన కుటుంబానికి సిఎం రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క న్యాయం చేయాలని కోరుతూ సెల్ఫీ వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేసి అనంతరం పురుగు మందు తాగి సోమవారం ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటనపై జిల్లా మంత్రి తుమ్మలతో మాట్లాడిన సిఎం.. సమగ్ర విచారణకు ఆదేశించారు.

ద.మ.రైల్వే సిఎస్‌టిఇగా సౌరభ్ బందోపాధ్యాయ

ప్రజాశక్తి -హైదరాబాద్‌బ్యూరో

దక్షిణ మధ్య రైల్వేలో ప్రిన్సిపల్ చీఫ్ సిగ్నల్ అండ్ టెలికాం ఇంజనీర్‌గా ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ సిగ్నల్ ఇంజనీర్స్ (ఐఆర్‌ఎస్‌ఎస్‌ఇ) అధికారి సౌరభ్ బందోపాధ్యాయ సికింద్రాబాద్ రైల్ నిలయంలో బాధ్యతలు స్వీకరించారు. 1990 బ్యాచ్‌కి చెందిన ఆయన మౌలానా ఆజాద్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ పూర్తి చేశారు. అదే సంవత్సరం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిఎస్‌సి) పరీక్షలో 21 ఏళ్లకే ఉత్తీర్ణత సాధించారు. అప్పటి నుంచి దేశంలోని పలు రైల్వే జోన్లలో వివిధ హోదాల్లో ఆయన పనిచేశారు. ఈ సందర్భంగా సిగ్నల్ అండ్ టెలికం విభాగం అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

ఆటో మెకానిక్‌ల ఆరోగ్య సంరక్షణే లక్ష్యం

- మోతుల్ దక్షిణాసియా సిఇఒ నాగేంద్ర

ప్రజాశక్తి - హైదరాబాద్

ఆటో మెకానిక్‌లు, వాళ్ల కుటుంబాల ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని మోతుల్ ఇండియా, దక్షిణాసియా సిఇఒ నాగేంద్ర పాయ్ తెలిపారు. మోతుల్ ఇండియా ఆధ్వర్యంలో స్మైల్ ఫౌండేషన్ సహకారంతో ఆటో మెకానిక్‌లు, వాళ్ల కుటుంబాల కోసం హైదరాబాద్‌లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రీమియం, అధిక పనితీరు గల ఇంజన్, ఇండస్ట్రియల్ లూబ్రికెంట్ల తయారీలో అగ్రగామిగా ఉన్న మోతుల్ ఇండియా 'మోతుల్ సెహత్ కి సమృద్ధి' తన సిఎస్‌ఆర్ చొరవలో భాగంగా ఈ ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశంలోని 20 నగరాల్లో నిర్వహించనున్న ఆరోగ్య శిబిరాల్లో ఇది మొదటిదన్నారు.

యాదాద్రిలో ఎస్‌బిఐ లైఫ్ కొత్త శాఖ ఏర్పాటు

ప్రజాశక్తి - హైదరాబాద్

ప్రయివేటు బీమా సంస్థల్లో ఒకటైన ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ తమ వినియోగదారులకు బీమా సేవలను అందుబాటులోకి తేవడంపై మరింతగా దృష్టి కేంద్రీకరించినట్లు ప్రకటించింది. ఈ క్రమంలోనే యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏర్పాటు చేసిన కొత్త శాఖ కార్యాలయాన్ని ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ రీజనల్ డైరెక్టర్ (హైదరాబాద్ రీజియన్) అభిషేక్ మజుందార్ ప్రారంభించారు. దీంతో ఆ పరిసర ప్రాంతాల్లో జీవిత బీమా విస్తృతికి మరింత దోహదం చేయనుందని మజుందార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ అధికారులు పి వంశీధర్ రెడ్డి, పి శ్యామ్ సుందర్ రాజు, వినీత్ శుక్లా, ఎస్ ఫ్రెడ్‌లిన్ పాల్గొన్నారు.

దీక్ష విరమించిన మోతిలాల్ నాయక్

- నేటి నుంచి పోరాటం తీవ్రం చేస్తానని వెల్లడి
- నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

ప్రజాశక్తి -హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలోని నిరుద్యోగుల డిమాండ్ల కోసం గాంధీ ఆస్పత్రిలో 9 రోజులు నిరాహార దీక్ష చేసిన తెలంగాణ నిరుద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జెఎసి) నాయకుడు మోతిలాల్ నాయక్ సోమ వారం కొబ్బరి నీళ్లు తాగి దీక్షను విరమించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. అన్న పానీయాలు లేకుండా దీక్ష చేస్తున్నందున ఆరోగ్యం సహకరించడం లేదని, క్రియాటిన్ లెవల్స్ పెరిగి.. కిడ్నీ, లివర్ పాడయ్యే పరిస్థితికి రావడంతో దీక్ష విరమించినట్టు చెప్పుకొచ్చారు. నిరుద్యోగుల డిమాండ్ల కోసం తొమ్మిది రోజులు దీక్ష చేశానని, ఈ దీక్షతో ఒక్క ఉద్యోగం కూడా పెరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి నుంచి తీవ్ర పోరాటం చేస్తానని చెప్పిన మోతిలాల్.. 50 వేల ఉద్యోగాలు వచ్చే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినా నిరుద్యోగుల సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదని, ఇతర రాష్ట్రాల పెత్తనం పోయినా తెలంగాణ యువత బతుకులు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన కాంగ్రెస్.. ఇప్పుడు ఆ దిశగా అడుగులు వేయడంలేదని విమర్శించారు. 25-35 ఏళ్ల వయస్సున్న యువత ఉద్యోగాల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నారని, వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారిస్తామని హామీనిస్తే సరిపోదని, ప్రభుత్వం జీవోలను రిలీజ్ చేసే వరకు ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలే ఇవ్వ, తాను నిరాహార దీక్ష చేపట్టడానికి వేరే డిమాండ్లేవీ లేవన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయడం, రిక్రూట్‌మెంట్ పరీక్షలకు నోటిఫికేషన్ జారీ చేయడంలో విఫలమైందన్నారు. ఈ ప్రభుత్వానికి రాజకీయాలపై ఉన్న శ్రద్ధ విద్యార్థులు, నిరుద్యోగులపై లేదన్నారు. మనుషులు చచ్చిపోయినా పట్టించుకోక పోవడం ప్రజాపాలనా..? అని ప్రశ్నించారు. తన ఫోన్ లాక్కుని ఎవరితోనూ మాట్లాడనీయకపోవడం సరికాదన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.P. NO. 16 OF 2024

BETWEEN:
Vattam Sai Kumar, S/o.Subrahmanyam, Hindu, Aged 29 years, D.No. 37-5-15, NTR Statue Street, Beside Siva Rama Colour Lab, Innespeta, Rajahmundry. ***...Petitioner***

AND

1. Gunti Vinay, S/o Not Known, Hindu, Aged 33 years, Behind APR Praveen's Crystal Avenue, RTC Colony, Saheb Nagar, Hyderabad, Telangana 500070.
2. Majji Devi, D/o Not Known, Hindu, Aged 27 years, Beside Srirama Colony Lab, Innespeta, Rajahmundry, 533101.
3. Girirajula Nagaraju, S/o Not Known, Hindu, Aged 41 years, D.No. 9-2-65/A, Hasmathpet, Old Bowenpally, Hyderabad, Telangana 500011. Ph.9700001619.
4. Kandula Varahalasetti, S/o Not Known, Hindu, Aged 29 years, Beside Axis Bank Street, Dead end House, 2 nd Floor, SR Nagar, Hyderabad 500038. Ph.9652154510
5. Madagoni Hari Krishna, S/o Not Known, Hindu, Aged 29 years, Opposite Hanuman Kirana Shop, Bank Colony, Munuganoor, Hayath Nagar, Hyderabad-501511.
6. Kommara Raj Kiran,S/o Not Known, Hindu, Aged 30 years, Samsrigudem, Nidadhavole, West Godavari Dt.,
7. Kondaveti Venkateswarlu, S/o Not Known, Hindu, Aged 30 years, Plot No. 701/A, 4 th Floor, Road No. 36, Jubli Hills, Hyderabad, Telangana, 500033. Ph.8096232188.
8. Vuda Laxman, S/o Not Known, Hindu, Aged 29 years, Masjid Centre, Kakinada.
9. Madadapu Taraka Raghava, S/o Not Known, Hindu, Aged 28 years, H.No. 124, Flat No. 007, 4th cross, Chandrareddy Layout, Near Happy Kids School, Channasandra, Banglore, Karnataka State- 560067.
10. Nanini Suresh, S/o Not Known, Hindu, Aged 30 years, Plot No. 701/A, 4 th Floor, Road No. 36, Jubli Hills, Hyderabad, Telangana, 500033.
11. Chalumuri Satish Kumar, S/o Not Known, Hindu, Aged 30 years, D.No. 9-2-65/A, Hasmathpet, Old Bowenpally, Hyderabad, Telangana-500011.
12. Thommandru Abhisheik, S/o Not Known, Hindu, Aged 26 years, Behid KCR Apartments, Near Market, Vanasthalipuram, Hyderabad, Telangana 500070.
13. Arasavalli Yashoda Krishna, S/o Not Known, Hindu, Aged 27 years, Beside Axis Bank Street, Dead end House, 2 nd Floor, SR Nagar, Hyderabad 500038.
14. Nalla Dinesh, S/o Not Known, Hindu, Aged 31 years, D.No. 9-2-65/A, Hasmathpet, Old Bowenpally, Hyderabad, Telangana 500011.
15. Pola Bhagawan, S/o Not Known, Hindu, Aged 29 years, D.No. 9-2-65/A, Hasmathpet, Old Bowenpally, Hyderabad, Telangana 500011.
16. N Chandana, D/o Not Known, Hindu, Aged 26 years, Beside Axis Bank Street, Dead end House, 2 nd Floor, SR Nagar, Hyderabad 500038.
17. Bandaru Shiva Kumar, S/o Not Known, Hindu, Aged 29 years, Beside Axis Bank Street, Dead end House, 2 nd Floor, SR Nagar, Hyderabad 500038.
18. Koka Jayasri, D/o Not Known, Hindu, Aged 28 years, Beside Srirama Colony Lab, Innespeta, Rajahmundry, 533101.
19. Indu Gujjar, D/o Not Known, Hindu, Aged 28 years, Sanivarapupeta, Eluru.

...Respondents

పై గ్రంధములో పిటీషనరు/డెటరు తనకు గల అప్పులు చెల్లించు శక్తి లేదని ఇన్సాల్వెంటుగా/ దివాళాదారుగా డిక్లేరు చేయమని కోరుచూ పై పిటీషను దాఖలు చేసియున్నారు. కావున పైన తెలిపిన రెస్పాండెంట్సుకు గాని, ఎవరికైనా పై గ్రంధములో ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల **ది. 10-07-2024వ తేదీన** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ఉదయం గం|| 10.30 ని||లకు** హాజరై వారికి గల అభ్యంతరములు పై కోర్టు వారి ఎదుట మనవి చేసుకోవలెను. కావున ఎల్లరకు తెలియపర్చడమైనది.

వాయిదా: 10-07-2024
రాజమండ్రి, 02-7-2024 **ఎ.సునీల్,** అడ్వకేట్, రాజమండ్రి

పనితీరు మార్చుకోండి

- వినూత్నంగా ఆలోచించండి.. ప్రజలకు చేరువ కండి
- వారానికో రోజు క్షేత్ర స్థాయి పర్యటన చేయండి
- నెలకోసారి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించండి
- దేశానికి తెలంగాణను ఆదర్శంగా నిలపండి
- ఐఎఎస్‌లకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం
- అన్ని విభాగాల ముఖ్య కార్యదర్శులతో సిఎం సమీక్షా సమావేశం

సమీక్షలో మాట్లాడుతున్న సిఎం రేవంత్‌రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

"ఐఎఎస్‌లు తమ పని తీరును మార్చుకోవాలి. చాలా జిల్లాల్లో కలెక్టర్లు ఆఫీసులు దాటడం లేదు. విధిగా క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లి ప్రజలతో మమేకం కావాలి. జనానికి ఉపయోగపడే కొత్త కార్యక్రమాలు, వినూత్న ఆలోచనలతో ముందుకు సాగండి. అభివృద్ధి, సంక్షేమ పథకాలను పేదలకు అందించడంలో పారదర్శకంగా వ్యవహరించండి. తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలపండి" అని ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని అన్ని విభాగాల కార్యదర్శులతో మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. మొత్తం 29 విభాగాలకు చెందిన ఐఎఎస్ అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో ప్రభుత్వ పథకాలు, ప్రాధాన్యతాక్రమం, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య తత్సంబందాలు తదితర అంశాలపై వారికి సిఎం దిశా నిర్దేశం చేశారు.

ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు ఎంతో మంది సిఎంలతో పని చేసిన అనుభవమున్న అధికారులు ఇప్పటికీ కీలక విభాగాల్లో ఉన్నారనీ, సర్కార్ ఆలోచనా విధానానికనుగుణంగా వారు తమ పనితీరును మెరుగు పరుచుకోవాలని సూచించారు. ప్రతి రోజూ సమయం ప్రకారం సచివాలయంలో అందుబాటులో ఉండాలని కోరారు. కేవలం ఆఫీసులకు పరిమితం కాకుండా తమ విభాగం పనితీరును పర్యవేక్షించేందుకు వారానికోసారి జిల్లాల పర్యటనకు వెళ్లాలని సూచించారు. నెలకోసారి అన్ని జిల్లాల ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, సంబంధిత విభాగం చేపట్టిన కార్యక్రమాలు, జరుగుతున్న పనుల పురోగతిని తెలుసుకోవాలని ఈ సందర్భంగా సిఎస్‌ను ఆదేశించారు. ఆస్పత్రులు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ సేవలందించే అన్ని విభాగాలను సంబంధిత అధికారులు తరుచూ పర్యటించాలని కోరారు. ప్రజా సమస్యలు తమ దృష్టికి వచ్చిన వెంటనే కింది స్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు తక్షణమే స్పందించాలని ఆదేశించారు. తమ పరిధిలోని శాఖలు, విభాగాలపై అవగాహన పెంచుకోవడంతో పాటు సిబ్బంది పని తీరును మెరుగుపరిచేందుకు అవసరమైన ప్రక్షాళన చేయాలని సూచించారు. ఐఎఎస్ అధికారులందరూ విధిగా ఒక్కో ఫ్లాగ్ షిప్ ఐడియాను రెండు వారాల్లో ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. అధికారులందరూ ఏకతాటిపై పని చేస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి వంద రోజుల్లోనే ప్రజలకిచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీల్లో అయిదు గ్యారంటీలను అమలు చేసిందని సిఎం చెప్పారు. తర్వాత వంద రోజులు ఎన్నికల కోడ్ కారణంగా ప్రభుత్వ కార్యక్రమాలు, పనులు నిలిచిపోయాయనీ, ఇకపై అధికారులు విధిగా పాలనపైనే దృష్టి సారించాలని ఆదేశించారు. వ్యక్తుల ఇష్టాయిష్టాలతో తమ ప్రభుత్వానికి సంబంధం లేదని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. వ్యక్తిగతంగా అధికారులపై రాగద్వేషాలేమీ లేవనీ, వారి పని తీరు ఆధారంగానే తదుపరి ఉన్నతావకాశాలుంటాయని చెప్పారు. బాగా పని చేసే వారికి ప్రోత్సాహకాలుంటాయని సిఎం ఈ సందర్భంగా అధికారులకు భరోసా ఇచ్చారు. లేనిపోని సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దని, సిఎం కార్యాలయం ఇచ్చే సలహాలు సూచనలు పాటించాలని ఆదేశించారు. త్వరలోనే వారానికో జిల్లా పర్యటనకు వెళతానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులతో పాటు క్షేత్ర స్థాయిలో వివిధ కార్యక్రమాల అమలు తీరును స్వయంగా పరిశీలిస్తానని చెప్పారు. స్థానిక ప్రజలను కలుసుకునేలా తన పర్యటన ఉంటుందని ఐఎఎస్ అధికారులను అప్రమత్తం చేశారు. జిల్లా పర్యటనల షెడ్యూలు త్వరలోనే విడుదల చేస్తామని వారికి చెప్పారు. ఈ సమావేశంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సిఎంఒ ముఖ్య కార్యదర్శి శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

పేపర్ లీకులపై ప్రధాని మౌనమేలా?

- పదేళ్ల మోడీ పాలనలో 70 పరీక్ష పేపర్ల లీకులు
- 'నీట్'పై సుప్రీం సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి
- 4న భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి
- విద్యాసంస్థలు, కోచింగ్ సెంటర్లు, ప్రజలు సహకరించాలి
- విద్యార్థి, యువజన సంఘాల ఐక్య కార్యాచరణ సమితి విజ్ఞప్తి

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బిజెపి పాలిత రాష్ట్రాల్లో పరీక్ష పేపర్ లీకులు జరుగుతున్నా ప్రధాని నరేంద్రమోడీ స్పందించపోవడం అప్రజాస్వామికమని, పదేళ్ల మోడీ పాలనలో 70 పరీక్ష పేపర్లు లీక్ అయ్యాయని విద్యార్థి, యువజన సంఘాల ఐక్య కార్యాచరణ సమితి పేర్కొంది. నీట్ పరీక్ష రద్దుతో పాటు అవకతవకలు, అక్రమాలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ నాంపల్లిలోని టిజెఎస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఎన్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ, వైజేఎస్, విజెఎస్, ఎఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు, డివైఎఫ్ఐ, ఎఐవైఎఫ్, పివైఎల్, పిడిఎస్‌యు, పివైఎల్ విద్యార్థి, యువజన సంఘాల విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ.. మోడీ పాలనలో పరీక్ష ప్రశ్న పత్రాల లీకేజీలు సాధారణమయ్యాయన్నారు. పోటీ పరీక్షల నిర్వహణలో ఎన్‌టిఎ విఫలమైందన్నారు. ఈ విషయాలపై స్పందించాల్సిన ప్రధాని మౌనంగా ఉంటున్నారని, లీకేజీలు జరుగుతున్నది బిజెపి పాలిత రాష్ట్రాల్లోనేనని.. అందుకే మోడీ స్పందించడం లేదని విమర్శించారు. పేపర్ లీకేజీలకు బిజెపి నేతలు కారణమనే అనుమానాలు ఉన్నాయన్నారు. ఎన్‌టీఏ తప్పు చేసింది కాబట్టే దాని డైరెక్టర్ జనరల్ సుబోధ్ కుమార్‌ను తొలగించారన్నారు. దేశ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై నిర్లక్ష్య పూరిత వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. అందుకే ఈనెల 4న భారత్ బంద్‌కు పిలుపునిచ్చామని చెప్పారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.రజనీకాంత్, జాయింట్ సెక్రటరీ ఎం.మమత మాట్లాడుతూ.. 24లక్షల మంది విద్యార్థుల భవిష్యత్‌తో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల రూపాయలు చెల్లించి లాంగ్ టర్మ్ కోచింగ్‌లు తీసుకున్న విద్యార్థులు, తల్లిదండ్రుల ఆవేదన మోడీ సర్కార్‌కు పట్టకపోవడం అన్యాయమన్నారు. నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. స్వచ్ఛందంగా అందరూ బంద్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ మాట్లాడుతూ.. నీట్ బాధిత విద్యార్థులకు కేంద్రం న్యాయం చేయాలని, పరీక్షను రద్దు చేసి, తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎన్‌టీఏను రద్దు చేయాలని, రాష్ట్రాలకే నీట్ పరీక్ష నిర్వహించుకునే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 4న నిర్వహించ తలపెట్టిన భారత్ బంద్‌కు విద్యాసంస్థలు, కోచింగ్ సెంటర్లు, వ్యాపారవేత్తలు, ప్రజలు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. యువజన సమితి రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సలీమ్ పాషా మాట్లాడుతూ.. నీట్ సమస్యపై సిబిఐ దర్యాప్తు సరిగ్గా జరగడం లేదని, సిబిఐ ప్రస్తుతం మోడీ చేతిలో కీలుబొమ్మగా మారిందని విమర్శించారు. అందువల్ల సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. విజెఎస్ రాష్ట్ర అధ్యక్షులు మాసంపల్లి అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షను రద్దు చేసి, తిరిగి నిర్వహించాలన్నారు. లేకుంటే ఐక్య విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ మాట్లాడుతూ.. నీట్ అక్రమాలపై సీబీఐ విచారణ కాకుండా.. సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని, ఎంసెట్ లాగే నీట్ పరీక్ష నిర్వహణ రాష్ట్రాలకే అప్పగించాలని డిమాండ్ చేశారు. పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షులు కెఎస్ ప్రదీప్, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ, ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్, పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షులు సాగర్, వైజేఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్ర వీరన్న, రాష్ట్ర కో-ఆర్డినేటర్ కొత్త రవి, వీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరాల శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నకిరేకంటి నరేందర్ మాట్లాడారు. నీట్‌తో పాటు ఇతర స్కాములన్నీ బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే జరుగుతున్నాయని, వీటిల్లో ఆ పార్టీ పెద్దల హస్తం ఉందని అనుమానం కలుగుతోందన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని అర్ధమవుతుందన్నారు. రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ స్పందించాలని డిమాండ్ చేశారు. 25 రోజులుగా నీట్ పేపర్ లీకేజీ కుంభకోణానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విద్యార్థి యువజన సంఘాలు ఆందోళన చేస్తున్నా, పార్లమెంటులో ప్రతిపక్షాలు చర్చకు పట్టుబడుతున్నా ప్రధాని మోడీకి చీమ కుట్టినట్టు లేదని, వెంటనే దేశ ప్రజలకు మోడీ క్షమాపణ చెప్పాలన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, నగర అధ్యక్షులు హస్మి బాబు, కార్యదర్శి ఎండీ జావిద్, ఇతర విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి

- జిఒ నెం10ని రద్దు చేయాలి
- అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అంగన్‌వాడీ ఉద్యోగులకు నష్టం కలిగించే జీఓ నెంబర్ 10ని రద్దు చేసి, సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ అంగన్‌వాడీ వర్కర్స్ (టీచర్స్) అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆదిలాబాద్‌లోని సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్స్‌కు రూ.2లక్షలు, హెల్పర్స్‌కు రూ.లక్ష పెంచుతూ కొత్త జీఓను జారీ చేయాలన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు అత్యంత తక్కువ డబ్బులు చెల్లించి, జులై 24 తర్వాత ఇంటికి పంపించే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విఆర్ఎస్ సౌకర్యం కల్పించాలన్నారు. రాష్ట్రంలో 65 సంవత్సరాలు పూర్తయిన అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ సుమారు 10 వేల మంది పని చేస్తున్నారన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారంతోపాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని 2023 సెప్టెంబర్ 11 నుంచి అక్టోబర్ 4 వరకు నిరవధిక సమ్మె చేశారని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్స్‌కు పెన్షన్, విఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిందన్నారు. అనంతరం రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు తీవ్రమైన నష్టం కలిగించే ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మెకు ముందు గత బీఆర్ఎస్ ప్రభుత్వం జీఓ నెం.10ని జారీ చేసిందని చెప్పారు. ఈ అంశాలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిశీలించకుండా పక్కన పెట్టడం సమంజసం కాదన్నారు. పైగా అంగన్‌వాడీ ఉద్యోగులు వ్యతిరేకించిన పాత జీఓను అమలు చేయాలని చూడటం అన్యాయమన్నారు. జూన్ 17న ఐసిడిఎస్ మంత్రి సీతక్కకు విన్నవించగా.. సానుకూలంగా స్పందించారని తెలిపారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెరుగుతాయని, వీఆర్ఎస్ సౌకర్యం వస్తుందని అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారన్నారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.సునీత, జిల్లా అధ్యక్షురాలు డి.వెంకటమ్మ, నాయకులు డి.సునీత, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్, నాయకులు యాటల సోమన్న, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొజ్జ ఆశన్న, అన్నమొల్ల కిరణ్ పాల్గొన్నారు.

చెంచులతో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

పోడు సాగులో ఇబ్బందులు పెట్టొద్దు

- కొత్తగా అడవిని నరకొద్దు
- అంతరించిపోతున్న చెంచు జాతిని కాపాడుకోవాలి
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పోడు భూముల సాగులో ఇబ్బందులకు గురిచేయొద్దని, అంతరించిపోతున్న చెంచు జాతిని కాపాడుకోవాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం నల్లమల్ల ప్రాంతం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో మంత్రి పర్యటించారు. పలు అభివృద్ధి పనుల ప్రారంభం, శంకుస్థాపనలు చేశారు. మున్ననూరు గ్రామంలో చెంచులతో మంత్రి ముఖాముఖి మాట్లాడారు. పోడు భూములను సాగు చేసుకుంటున్న వారిని ఇబ్బందులకు గురి చేయొద్దని అటవీశాఖ అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు చెప్పారు. కొత్తగా చెట్లను నరికి సాగు చేయొద్దని, అడవిని రక్షించుకొని సంపదను, వనరులను సృష్టించుకోవాలని చెంచులకు సూచించారు. చెంచులకు ఉపాధి, వనరుల సౌకర్యాలు కల్పించాలనే ప్రధాన లక్ష్యంతోనే ఆనాడు ఇందిరా గాంధీ, నెహ్రూ ఐటిడిఎల ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఎస్‌టిలుగా గుర్తింపు, పోడు భూముల సాగు చేసుకునే హక్కు, రిజర్వేషన్లు, అనేక చట్టాలు చేశారని చెప్పారు. నల్లమల్ల బిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంతంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్టు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఐటిడిఎలు వెనుకబాటుకు గురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. చెంచు ప్రజలకు వైద్యం, విద్య, ఆహారం, ఇల్లు ఉండేలా ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు, వృత్తిరీత్యా డాక్టర్లు అయిన వంశీకృష్ణ దంపతులు నల్లమల్ల ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నారని అన్నారు. అంతరించిపోయే జాతుల్లో చెంచు జాతి కూడా ఉందని, దాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పోడు భూముల విషయంలో అధికారులు సామరస్యంగా సమస్యను పరిష్కరించాలని సూచించారు. అడవిని కాపాడుకోవడంతోపాటు చెంచులకు జీవనోపాధి లభిస్తుందని తెలిపారు. నల్లమల్ల ప్రాంతం చెంచుల అభివృద్ధి కోసం ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ.. చెంచుల అభివృద్ధి కోసం, విద్య, వైద్యంపై అనేక సదుపాయాలు కలిస్తున్నట్టు చెప్పారు. చెంచుల సమస్యలపై మంత్రికి వివరించారు.

'అశ్వారావుపేట సిఐని సస్పెండ్ చేయాలి'

దళిత ఎస్ఐ శ్రీరాములు శ్రీనును వేధించిన సిఐ జితేందర్‌రెడ్డిని సస్పెండ్ చేయాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ఆ సంఘం నేతలు డిజిపితో పాటు జాతీయ ఎస్‌సి కమిషన్, రాష్ట్ర ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ సభ్యులు బాబు నాయక్, జిల్లా శంకర్‌లకు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎస్ఐని వారు పరామర్శించారు.

IN THE COURT OF THE ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION) CUM JIDICIAL 1ST CLASS MAGISTRATE:: PUTTUR
O.S.No 192/2023
BETWEEN:-
G.Narayanamma & another **...Plaintiffs**
AND:-
B. Subramanyam & others **...Defendants**
SUIT SUMMONS TO DEFENDANT NO.1
B.Subramanyam S/o. B. Munuswamy, D.No.3-5-694/1. Vittakvadi, Narayanaguda, Hyderabad - 500029.
The plaintiffs filed suit against you and others. The above case posted for your appearance before Hon'ble Additional Civil Judge (Junior Division) Court, Puttur, Tirupathi District on: 30.07.2024 in person or through your advocate at about 10:30 AM and file your objections if any otherwise the matter will be decided Ex-Party.
Date of hearing: 30.07.2024.
B. Raveendra, B.Sc., B.L.,
U.S. Rayudu, M.Sc., B.L.,
P.G. Venkatesh, B.Sc., B.L.,
A.Deepak., M.A., LL.B.,
Advocates/Puttur.

In the Court of the Motor Accidents Claims Tribunal (VIth Addl. District Judge):: GOOTY
M.V.O.P.No.90/2022
Between:
Nallabothula Shiva Anjineyulu **... Petitioner**
And
Mohd.Ayub@Mohammad Ayub and 2 Others **... Respondents**
1వ రెస్పాండెంట్‌కు నోటీసు
To,
R1
Mohd.Ayub@Mohammad Ayub,
S/o Mohammad Yusuf,
R/o D.No.8-14/134/6/2/1,
Mustafa Nagar, Jhanuma, Falaknuma,
Bahadurpura, Hyderabad,
Telangana State - 500 053

వాహన ప్రమాదములో అర్జీదారుని వాహనమునకు కలిగిన నష్టము కొరకు నష్టపరిహారము ఇప్పించవలసినదిగా అర్జీదారుడు నీ పైన మరియు ఇతరులపైన నష్టపరిహారము ఇప్పించవలసినదిగా అర్జీదారుడు పై కోర్టు యందు అర్జీదాఖలు చేసి యున్నాడు. సదరు అర్జీ నందు నీ యొక్క హాజరు నిమిత్తము 16-07-2024వ తేదీకి వాయిదా వేసి యున్నారు.

కావున నీవు 16-07-2024వ తేదీన ఉదయం 10-30 గంటలకు పై కోర్టు నందు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై ఏవైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనవలయును. అట్లు లేని యెడల నీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలుపడమైనది.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
పి.వి. తిమ్మారెడ్డి
అర్జీదారుని వకీలు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు, అవనిగడ్డ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్
I.A. No. 20/2024 in I.A. No. 371/2023 in ATC 1/2023
బిట్వీన్
1) బావిరెడ్డి వెంకటేశ్వరరావు
2) బావిరెడ్డి రవీంద్ర ..... పిటీషనర్లు
మరియు
1) అందె లెనిన్
2) తుంగల రవిచంద్ర
3) బావిరెడ్డి రాధాకృష్ణమూర్తి
4) బావిరెడ్డి రాజారావు
5) బావిరెడ్డి జనార్ధనరావు
6) అందె శ్రీరామమూర్తి తండ్రి పోతరాజు, హిందువు, వయస్సు 55 సం||లు, హైదరాబాద్, తెలంగాణా రాష్ట్రం
7) గుడివాక వాసుదేవుడు, తండ్రి వెంకటేశ్వరరావు, హిందువు, వయస్సు 45 సం||లు, హైదరాబాద్, తెలంగాణా రాష్ట్రం. .... రెస్పాండెంట్లు
నోటీసు
మీలో 6, మరియు 7 రెస్పాండెంట్లు అయిన వారికి పై కోర్టువారి ఉత్తర్వులననుసరించి పై నెంబరు I.A. No. 20/2024 కి సంబంధించి పిటీషనర్లు శ్రీ కోర్టుద్వారా మీకు అనేకమార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున శ్రీ కోర్టువారి ఉత్తర్వులననుసరించి సదరు I.A. No. 20/2024 విషయాన్ని ఇందుమూలంగా తెలియపరచటమైనది. కావున మీరు ది. 12-7-2024 నాడు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరయి సదరు I.A. No. 20/2024 లో ఆక్షేపణలు వున్నా శ్రీ కోర్టువారికి తెలియపరచవలెను. లేనిచో సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులననుసరించి)
వాయిదాతేది :12-7-2024
పీర్ల రామచంద్రరావు,
న్యాయవాది, అవనిగడ్డ.
సెల్ : 9492107729

IN THE COURT OF THE MACT CUM XXV ADDL. CHIEF JUDGE CITY CIVIL COURTS AT :: HYDERABAD
M.V.O.P No. 287 of 2023
Between:
Smt. Banuka Kalyani & Others, ... Petitioner
AND
D. Sameer and Others, ...Respondents
NOTICE
To
1.D. Sameer, S/o. Shali Sahib, aged Major, Occ: Nill, R/o. Plot No.7-1 ECIL Colony Hyderabad,
2.Hara Kumar Misra, S/o Hara Prasanna Misra aged Major, Occ: Business, # 1-57/248/C FNO-402, Block-C, Sri Ram Nagar colony, Kondapur, Hyderabad.
...(Respondent No. 1& 2)
Please take notice that the above-named plaintiff has filed the Suit for recovery of money against you.
That the above case is posted to **29-08-2024** at **10.30** a.m., for your appearance. If you fail to attend before the Hon'ble Court on the above said date and time, the case will be decided in your absence, as per law.
(BY ORDER OF THE COURT)
KODARI MALLIKARJUN
ADVOCATE
1st Floor, Sandhya Enclave,
Flat No.104, Dwarakapuri colony,
Punjagutta,Hyderabad- 500082
Mob: +91-76608 93639

గత పాలకుల నిర్లక్ష్యంతోనే 'సీతారామ' ఆలస్యం

- ఖమ్మం జిల్లాపైనా బిఆర్ఎస్‌ది కపట ప్రేమ
- రూ.100 కోట్లతో లింక్ కెనాల్ ఏర్పాటు
- 10 టిఎంసిలతో రిజర్వాయర్ నిర్మిస్తాం
- మున్నేరు నుంచి ఏటా పాలేరుకు జలాలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

సీతారామ ప్రాజెక్టును పరిశీలిస్తున్న మంత్రి పొంగులేటి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఉమ్మడి ఖమ్మం జిల్లా, మహబూబాబాద్ జిల్లాల సాగుకు సీతారామ ప్రాజెక్టు జీవధార వంటిదని, గత పాలకుల నిర్లక్ష్యంతోనే ఈ ప్రాజెక్టు ఆలస్యమైందని, దాంతో మూడు జిల్లాల రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని గృహ, సమాచార, సాగునీటి, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇరిగేషన్ ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సమృద్ధిగా సాగు నీటిని అందించడమే లక్ష్యమని తెలిపారు. కృష్ణా, గోదావరి జలాలను అనుసంధానం చేస్తూ రూ.వంద కోట్లతో ప్రత్యేక లింక్ కెనాల్‌నూ త్వరలో నిర్మిస్తామన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంలోని చాప్లతండా వద్ద కొనసాగుతున్న సీతారామ ప్రాజెక్టు కెనాల్స్ పనులు, భూ సేకరణ, ప్రాజెక్టు పూర్తి కావడానికి కావాల్సిన నిధులు, ఎదురవుతున్న సమస్యలను ఇరిగేషన్, ఇంజనీరింగ్ అధికారులు.. మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం జలయజ్ఞంలో భాగంగా రాజీవ్‌సాగర్, ఇందిరా సాగర్ పేరుతో ఈ ప్రాజెక్టును ప్రారంభించిందన్నారు. అయితే రాష్ట్ర విభజన అనంతరం గత బిఆర్ఎస్ ప్రభుత్వం రీ డిజైన్ పేరుతో కాలయాపన చేసి రెండు జిల్లాల రైతాంగంపై సవతి తల్లి ప్రేమను చూపిందన్నారు. 2.75 లక్షల ఎకరాలకు సాగునీరందించే ప్రాజెక్టును రీ డిజైన్ చేసి పేరు మార్చి మొదట 9వేల కోట్లు వాటినే మళ్లీ రూ.18వేల కోట్లకు పెంచిందన్నారు. దీంట్లో సుమారు రూ.8500కోట్లు ఖర్చు పెట్టినా ఇప్పటి వరకు ఒక్క ఎకరాకు నీరు అందించలేకపోయారని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు, కెనాల్ నిర్మాణం, లిఫ్టులు, రిజర్వాయర్ పనులపై రాష్ట్రప్రభుత్వం పూర్తిగా దృష్టి సారించినట్టు చెప్పారు. 15 రోజుల క్రితం హెడ్ వర్క్స్, ఫస్ట్ లిఫ్ట్, థర్డ్ లిఫ్ట్‌ను పరిశీలించామని, మొదటి లిఫ్ట్ ట్రయల్ రన్ జరిగిందన్నారు. హెడ్ రీచ్ వద్ద పనులు పూర్తి అయినా కెనాల్ పనులు పూర్తి కాకపోవటంతో నీటి విడుదల ఆలస్యమవుతుందన్నారు. గత పాలకులు ఇంత పెద్ద కెనాల్ ఏర్పాటు చేయాలని సూచించి కనీసం రిజర్వాయర్లు కూడా ఏర్పాటు చేయకపోవటం దారుణమన్నారు. సిఎం రేవంత్ రెడ్డి అనుమతితో సుమారు 10 టిఎంసిలతో రిజర్వాయర్ ఏర్పాటు చేయబోతున్నట్టు తెలిపారు. నాగార్జున సాగర్ ఆయకట్టులో సుమారు 1.55లక్షల ఎకరాలని, మీడియం ప్రాజెక్టులైన వైరా, లంకా సాగర్ ప్రాజెక్టుల పరిధిలో ఉన్న ఆయకట్టుతో పాటు మైనర్ ఇరిగేషన్‌లో ఉన్న ఆయకట్టు చెరువులను కూడా కెనాల్‌ను అనుసంధానం చేసి రైతులకు రెండు పంటలకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు. సుమారు రూ.వంద కోట్లు ఖర్చు పెట్టి లింకు కెనాల్‌ను ఏర్పాటు చేసి ఏన్కూరు వద్ద కృష్ణా కాలువలో వదిలేలా ప్రణాళికలు చేస్తున్నట్టు తెలిపారు. దాంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆయకట్టు మరింత పెరిగే అవకాశముందన్నారు. మున్నేరు నదిపై నుంచి గ్రావిటీతో సుమారు ప్రతి ఏటా కృష్ణా బ్యారేజీ నుంచి 38 నుంచి 42 టిఎంసిలు సముద్రంలో కలుస్తుందని, ఆ నీటిని గ్రావిటీతో ఈ సీతారామ ప్రాజెక్టులో డ్రాప్ చేసి పాలేరు రిజర్వాయర్‌కు పంపించటం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

ఏకకాలంలోనే రైతులకు రుణమాఫీ..

రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీని 2నెలల లోపు ఏకకాలంలోనే చేస్తామని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాలకు పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు. సీతారామ ప్రాజెక్టులో భాగంగా భూమిని కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం త్వరలోనే అందేలా చూస్తామని తెలిపారు. నిరుద్యోగులను పట్టించుకోని గత బిఆర్ఎస్ ప్రభుత్వం, నాయకులు నేడు వారిపై లేని ప్రేమను నటిస్తూ వారిని ప్రభుత్వానికి వ్యతిరేకంగా రెచ్చగొట్టడం సిగ్గు చేటన్నారు. గత ప్రభుత్వం టిఎస్‌పిఎస్‌సి ద్వారా పోటీ పరీక్షలు నిర్వహించి వాటిని లీక్ చేసి యువత భవిష్యత్తుతో చెలగాటమాడిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం టిఎస్‌పిఎస్‌సిని పున:రుద్ధరించి గాడిన పెట్టిందని తెలిపారు. ఇప్పటికే 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, అన్న మాట ప్రకారం ప్రతి ఏడాదీ జాబ్ కేలెండర్ విడుదల చేస్తామని తెలిపారు. యువత గత పాలకుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, టిఎస్‌పిఎస్‌పి ద్వారా త్వరలో విడుదల పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్రునాయక్, కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్, అడిషన్ కలెక్టర్ డేవిడ్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, మహబూబాబాద్ ఆర్‌డిఒ ఎల్ అలివేలు, అదనపు ఎస్‌పి తిరుపతిరావు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి, మూడు మండలాల ఇన్‌చార్జి కాలం రవీందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్, మండల, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రిటైల్‌లో విస్తరణకు ప్రణాళికలు

- హిస్సెన్స్ వెల్లడి

న్యూఢిల్లీ: భారత మార్కెట్‌లో వేగవంతమైన విస్తరణ, ప్రతిష్టాత్మక వృద్ధి ప్రణాళికలను రూపొందించినట్లు అంతర్జాతీయ ఎలక్ట్రానిక్స్ ఉపకరణాల తయారీదారు హిస్సెన్స్ తెలిపింది. ఇందుకోసం రిటైల్ విస్తరణలో వ్యూహాత్మక పంపిణీ భాగస్వామ్యం ద్వారా మార్కెట్‌లో రాణించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని హిస్సెన్స్ ఇండియా సిఇఒ పంకజ్ రాణా తెలిపారు. టెలివిజన్‌ల నుంచి ఎసిల వరకు అనేక రకాల ఉత్పత్తులను పరిచయం చేయనున్నామన్నారు.

ఫెనోమ్ చేతికి ట్రైడీ

- రెండేళ్లలో ఉద్యోగుల రెట్టింపు

హైదరాబాద్ : మానవ వనరుల సాంకేతిక స్టార్టప్ ట్రైడీని కొనుగోలు చేసినట్లు హెచ్‌ఆర్ టెక్ సంస్థ ఫెనోమ్ ప్రకటించింది. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఫెనోమ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (ఇంజనీరింగ్) శివానంద్ అకెల్ల మాట్లాడుతూ.. ఇది తమ ఇంటెలిజెంట్ టాలెంట్ ఎక్స్‌పీరియన్స్ ప్లాట్‌ఫామ్ పోర్ట్ ఫోలియోకు అదనపు జోడింపు అని పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్‌లోని విశాఖలో ఒక్కటి, హైదరాబాద్‌లో రెండు సెంటర్లలో 950 పైగా ఉద్యోగులు ఉన్నారన్నారు. వచ్చే రెండేళ్లలో కొత్తగా 1000 మందిని తీసుకోనున్నామని చెప్పారు. అదే విధంగా హైదరాబాద్ సెంటర్‌ను విస్తరించే యోచనలో ఉన్నామని తెలిపారు. హెచ్‌ఆర్ ప్రాక్టీషనర్స్‌కు సమర్థవంతమైన అనుభవాలను అందించనున్నామన్నారు. ఆన్‌బోర్డింగ్ అనేది టాలెంట్ జర్నీలో కీలకమైన సందర్భమన్నారు. ఇక్కడ అభ్యర్థులు ఉద్యోగులుగా మారుతారన్నారు. ప్రతిభ గల సంస్థలు వారిని విజయం సాధించేందుకు నియమించుకోవచ్చన్నారు. తాజా ఒప్పందంతో ట్రైడీ సహ వ్యవస్థాపకులు కిరణ్ మీనన్, నిఖిల్ గుర్జెర్, గౌరవ్ మాథురేతో సహా వారి బందం ఫెనోమ్‌కి మారుతుందన్నారు.

అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లో చేరాను

- ఎమ్మెల్సీ కవిత సహకారంతోనే రాజకీయాల్లోకి వచ్చా
- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరాను అని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం జగిత్యాల పట్టణంలోని పద్మనాయక మినీ కల్యాణ మండపంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సహకారంతోనే తాను రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు వ్యవసాయరంగ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలతోపాటు ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నందున కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు తెలిపారు. జగిత్యాల పట్టణంలో 4500 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టామని, వాటిలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో కొంత ఆలస్యం అయిందన్నారు. సిఎం, మంత్రుల సహకారంతో డబుల్ ఇళ్లకు మౌలిక సదుపాయాల కోసం రూ.32 కోట్ల 16 లక్షల మంజూరుకు జీవో తీసుకొచ్చినట్టు తెలిపారు. తమది కూడా రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబమే అని చెప్పారు. మాకునూరి శ్రీరంగరావు, మాజీ మంత్రి చొక్కారావు తమ కుటుంబ సభ్యులే అన్నారు. తాను ఎమ్మెల్యేగా పోటీ చేసే నాటికి జగిత్యాల నియోజవర్గంలో బీఆర్ఎస్‌కు ఎంపిటిసిలు, జడ్‌పిటిసి, కౌన్సిలర్ లేరని చెప్పారు. ప్రజాస్వామ్యంలో అధికార పార్టీలో ఉంటేనే నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ చేసిన విమర్శలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి తనకు ఎలాంటి వ్యక్తిగత విభేధాలూ లేవని తెలిపారు.

రాష్ట్రంలో గాడితప్పిన పాలన

- ఖమ్మం జిల్లాలో రైతు ఆత్మహత్యకు సర్కారే కారణం
- ఏడు మండలాలు, లోయర్ సీలేరు దక్కించుకోవాలి : హరీశ్‌రావు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన గాడి తప్పిందని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. ఖమ్మం జిల్లాలో రైతు ఆత్మహత్యకు రాష్ట్ర సర్కారే కారణమని ఆరోపించారు. రాష్ట్ర విభజన సమస్యల్ని పరిష్కరించాలని కేంద్రానికి సీఎం లేఖ రాయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఎపి సిఎం చంద్రబాబుపై ఒత్తిడి తీసుకొచ్చి ఏడు మండలాలు, లోయర్ సీలేరును తెలంగాణ వచ్చేలా చూడాలని కోరారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. సర్పంచి, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు ఎందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. తమ ప్రభుత్వ హయాంలో పంచాయతీలకు ప్రతినెలా నిధులు కేటాయించి ప్రాధాన్యం ఇచ్చామని గుర్తుచేశారు. ఇప్పుడు పంచాయతీ ట్రాక్టర్లలో డీజిల్ పోయించే పరిస్థితి కూడా లేదని దెప్పిపొడిచారు. రోడ్డు ట్యాక్సీ లేదనీ, బీమా లేదని వాటిని సీజ్ చేయించడం దారుణమన్నారు. ఏడు నెలల నుంచి జీతాలివ్వకుంటే పంచాయతీ కార్మికులు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. స్థానిక సంస్థలను ఎందుకు నిర్వీర్యం చేస్తున్నారని నిలదీశారు. ఎంపీటీసీలకు, జెడ్పీటీసీలకు కూడా గౌరవ వేతనాలు ఇవ్వడం లేదని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సర్పంచుల పెండింగ్ బిల్లులను చెల్లించాలనీ, పంచాయతీ, మున్సిపాల్టీ కార్మికులకు వేతనాలు, ఎంపిటిసిలు, జెడ్‌పిటి సభ్యులకు గౌరవ వేతనాలివ్వాలని కోరారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశమున్న నేపథ్యంలో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించి పారిశుధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. రెండు నెలల ఆసరా పింఛన్లను విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు గాడి తప్పాయని విమర్శించారు. ప్రభాకర్ తండ్రి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదన్నారు. ఎస్ఐ, తహసీల్దార్, కలెక్టరులలో ఎవ్వరు పట్టించుకున్నా ప్రభాకర్ ఆత్మహత్య జరిగేది కాదని చెప్పారు. ఆయన చావుకు కారణమైన వారిపై కేసులు నమోదు చేయకుండా వీడియో తీసిన వారిపై కేసులు పెట్టడం దారుణమన్నారు. బాధిత కుటుంబానికి ఆ భూమిని వెంటనే అప్పగించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గత ప్రభుత్వ సమాచారం, ఫొటోలు తొలగించడం దారుణం

- ప్రభుత్వ వెబ్ సైట్లు, సోషల్ మీడియా హ్యాండిల్స్ తొలగింపుపై కెటిఆర్ ఆగ్రహం
- చర్యలు తీసుకోవాలని సిఎస్ శాంతికుమారికి లేఖ

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ఏర్పడగానే ప్రభుత్వ వెబ్‌సైట్లు, సోషల్‌మీడియా హ్యాండిల్స్‌లో గత ప్రభుత్వానికి సంబంధించిన డిజిటల్ సమాచారాన్ని, ఫొటోలను తొలగించడం దారుణమని మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కె.తారకరామారావు పేర్కొన్నారు. ఉద్దేశపూర్వకంగా ఈ చర్యలకు పూనుకున్నవారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి కెటిఆర్ మంగళవారం లేఖ రాశారు. కొన్ని ముఖ్యమైన వెబ్ సైట్లను ఎత్తేయడం దారుణమని పేర్కొన్నారు. తెలంగాణకు సంబంధించిన కీలక సమాచారం భవిష్యత్తు తరాలకు తెలియకుండా చేయాలనే కుట్ర దీనిలో దాగి ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తొలగించిన వైబ్ సైట్లు, సోషల్ మీడియా హ్యాండిల్స్ వివరాలను లేఖలో పొందుపరిచారు. పబ్లిక్ డొమైన్ నుంచి తొలగించిన సమాచారాన్ని వెంటనే పునరుద్ధరించేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. కొందరి ఇష్టాయిష్టాల కోసం ప్రజల ఆస్తులను ధ్వంసం చేస్తే తెలంగాణ ప్రజలు క్షమించబోవని హెచ్చరించారు.

త్వరలో ప్రత్యేక కేటగిరీ టీచర్ల బదిలీలు

- వెబ్‌పోర్టల్‌ను రూపొందించిన విద్యాశాఖ
- వారం, పదిరోజుల్లో దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో ఉన్న ప్రత్యేక కేటగిరీ ఉపాధ్యాయుల బదిలీలు త్వరలో చేపట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ దీనిపై చర్చించారు. ఇందుకు సంబంధించి విద్యాశాఖ అధికారులు ప్రత్యేకంగా వెబ్‌పోర్టల్‌ను రూపొందించారు. దరఖాస్తు నమూనాను తయారు చేశారు. సాధారణ బదిలీల ప్రక్రియలో అవకాశం లభించని వారి కోసం దీన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు, క్యాన్సర్ బాధితులుగా ఉపాధ్యాయులు దరఖాస్తు చేసేందుకు అర్హులు. వారం, పది రోజుల్లో ప్రత్యేక కేటగిరీ ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులను స్వీకరించే అవకాశమున్నది. ఈ దిశగా అధికారులు కసరత్తు చేస్తున్నారు. అయితే, ప్రత్యేక కేటగిరీ ఉపాధ్యాయులు బదిలీ అవకాశం కల్పించాలంటూ విద్యాశాఖ కార్యాలయానికి వచ్చి ఉన్నతాధికారులకు విజ్ఞాపన పత్రాలను అందజేస్తున్నారు. ఇంకోవైపు ఒకే బడిలో రెండేండ్ల సర్వీసు పూర్తయిన వారు కూడా బదిలీ అవకాశమివ్వాలంటూ కోరుతున్నారు. వాటిని అధికారులు పరిశీలిస్తున్నారు.

కొత్త టీచర్లు వస్తేనే ఎస్‌జిటిలకు స్థానచలనం

రాష్ట్రంలో సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జిటి)ల పరిస్థితి అయోమయంగా మారింది. 26 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 1,22,386 ఉపాధ్యాయ పోస్టులున్నాయి. అందులో ప్రస్తుతం 1,03,343 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. 19,043 ఉపాధ్యాయ పోస్టులు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. అయితే రాష్ట్రంలో 50,808 మంది ఎస్జీటీలు పనిచేస్తున్నారు. వారిలో 25,036 మంది సోమవారం బదిలీ అయ్యారు. కానీ వారిలో 50 శాతం మంది ఎస్జీటీలకు మాత్రమే స్థానచలనం కలిగింది. మిగిలిన సగం మంది ఉపాధ్యాయులు బదిలీ అయినప్పటికీ అదే పాఠశాలలో కొనసాగాల్సి వస్తున్నది. కొత్త టీచర్లు వచ్చే వరకు వారు అక్కడే కొనసాగాల్సి ఉంటుంది. దీంతో బదిలీ అయి స్థానచలనం పొందని ఎస్జీటీలు ఆందోళన చెందుతున్నారు. వారిని వెంటనే రిలీవ్ చేయాలంటూ పలు ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. రాష్ట్రంలో మల్టీజోన్-1లో 11,177 మంది, మల్టీజోన్-2లో 7,765 మంది కలిపి మొత్తం 18,942 మంది ప్రభుత్వ, స్థానిక సంస్థల పరిధిలోని ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించాయి. హైకోర్టులో కేసు ఉండడంతో రంగారెడ్డి జిల్లాలో ఆ ప్రక్రియ నిలిచిపోయింది. ఇప్పుడు హైకోర్టు ఆదేశాలతో రంగారెడ్డి జిల్లాలో ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ ప్రారంభమైంది. సోమవారం 955 మంది స్కూల్ అసిస్టెంట్ల బదిలీలు జరిగాయి. బుధవారం సుమారు 700 మంది ఎస్జీటీలు, పీఈటీలు, భాషాపండితులకు స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు లభిస్తాయి. అందుకు సంబంధించిన ఉత్తర్వులను డీఈవో సుశీందర్‌రావు జారీ చేస్తారు. స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు వెంటనే కేటాయించిన పాఠశాలల్లో చేరాల్సి ఉంటుంది.

బిఆర్ఎస్ జిల్లా కార్యాలయం కూల్చివేతకు రంగం సిద్ధం

- గ్రేటర్ వరంగల్‌లో నోటీసుల జారీ..
- అనుమతుల ప్రతులను సమర్పించాలని ఆదేశం
- లేదంటే చట్టపరంగా చర్యలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) హన్మకొండ జిల్లా కార్యాలయానికి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు నోటీసులు జారీ చేశారు. హన్మకొండ బాలసముద్రంలోని సర్వేనెంబర్ 1066లో నిర్మించిన బిఆర్ఎస్ హన్మకొండ జిల్లా కార్యాలయానికి నిర్మాణ అనుమతులు, స్థల కేటాయింపునకు సంబంధించిన ప్రతులను మూడ్రోజుల్లో సమర్పించాలని కోరారు. ఈ మేరకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, హన్మకొండ డీసీసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి వరంగల్ ఆర్‌డీఓకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు ఈ నోటీసులు జారీ చేశారు.

మూడ్రోజుల్లో భూ కేటాయింపు, భవన నిర్మాణ అనుమతులకు సంబంధించిన ప్రతులను సమర్పించని పక్షంలో బిఆర్ఎస్ హన్మకొండ జిల్లా కార్యాలయాన్ని కూల్చివేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పక్కా వ్యూహంతో ముందుకు పోతున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఇది పార్క్ స్థలం కావడంతో బిఆర్ఎస్ నేతలు దీని అనుమతులపై స్పందించడం లేదని తెలుస్తోంది. ఏదేమైనా రెండోసారి నోటీసులు అందచేయడంతో నగరంలో హై టెన్షన్ నెలకొంది. అంతేకాదు, నల్లగొండ జిల్లాలోనూ అనుమతులు లేకుండా బిఆర్ఎస్ కార్యాలయాలు నిర్మించారని, వారికి నోటీసులు ఇవ్వాలని మంత్రి కోమటిరెడ్డి అధికారులను ఆదేశించినట్టు తెలుస్తోంది. బీఆర్ఎస్ హన్మకొండ జిల్లా పార్టీ కార్యాలయం కూల్చివేతకు రంగం సిద్ధమైనట్టు కనిపిస్తుంది. ఈ కార్యాలయానికి హన్మకొండ బాలసముద్రంలోని సర్వేనెంబర్ 1066లో ఎకరం భూమిని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించింది. అయితే దీనికి సంబంధించి ఎలాంటి ఉత్తర్వులు లేవని తెలుస్తోంది. ఈ సర్వేనెంబర్‌లో ఒకవైపు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, మరోవైపు బీఆర్ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా కార్యాలయాన్ని నిర్మించారు. కాగా, పార్టీ కార్యాలయం నిర్మించిన స్థలం పార్క్ స్థలంగా తెలుస్తుంది. దాంతో పార్టీ కార్యాలయానికి భూ కేటాయింపుపై ఎలాంటి ఉత్తర్వులు లేవని సమాచారం. ఇదిలా ఉంటే పార్టీ కార్యాలయ నిర్మాణానికి సైతం అనుమతులు తీసుకోలేదని తెలుస్తుంది.

ఎమ్మెల్యే 'నాయిని' ఫిర్యాదు..

డీసీసీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి హన్మకొండ ఆర్‌డీఓకు ఇచ్చిన ఫిర్యాదులో భాగంగానే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్ బీఆర్ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్‌కు నోటీసులు ఇచ్చారు. తొలుత నోటీసు ఇచ్చినా స్పందించకపోవడంతో తాజాగా మంగళవారం మరోమారు కార్పొరేషన్ అధికారులు నోటీసులు జారీ చేశారు. మూడ్రోజుల్లో భూ కేటాయింపు, భవన నిర్మాణ అనుమతి ప్రతులను సమర్పించాలని, లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ యాక్ట్ అండర్ 2019, సెక్షన్ 254 ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

వరంగల్‌లో బిఆర్ఎస్ నేతల కట్టడాల కూల్చివేత

వరంగల్ నగరంలో పుల్లాయికుంట సర్వేనెంబర్ 140లో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం వరంగల్ బీఆర్ఎస్ జిల్లా కార్యాలయ నిర్మాణానికి భూమిని కేటాయించింది. ఈ భూమిలో పార్టీ కార్యాలయం బదులు బీఆర్ఎస్ నేతలు షాపింగ్‌కు సంబంధించి షట్టర్లను నిర్మించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఈ విషయం తెలియడంతో వెంటనే ప్రభుత్వ ఆదేశాలతో మున్సిపల్ అధికారులు అనధికారికంగా నిర్మించిన ఆ భవనాలను కూల్చివేశారు. తాజాగా హన్మకొండ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయానికి నోటీసులు జారీ చేయడంతో ఈ భవనం కూల్చివేత ఖాయమనే ప్రచారం జరుగుతుంది.

పరిశోధకులకు ఇనాక్ రచనలు మార్గ నిర్దేశం

- రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ మాజీ చైర్మన్ శ్రీధర్

ప్రజాశక్తి కల్చరల్

నేరం ఆరోపించే వారు.. విచారించే వారు ఒక్కరే అయిన సమయంలో బడుగు జీవుల పక్షాన వకాల్తా పుచ్చుకొన్న వారు ఇనాక్ అని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ అయాచితం శ్రీధర్ అన్నారు. పరిశోధకులకు ఇనాక్ రచనలు మార్గ నిర్దేశం చేస్తాయని అయన పేర్కొన్నారు. శ్రీ త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళా వేదికపై గాన సభ నిర్వహణలో జరుగుతున్న ఆచార్య కొలకలూరి ఇనాక్ సాహితీ సమాలోచన సప్తాహంలో భాగంగా అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డి ఇనాక్ పరిశోధన సాహిత్యంపై సోదాహరణ ప్రసంగం చేశారు. ఇనాక్ రచించిన తెలుగు వ్యాస పరిణామం సమగ్రమైన సాహితీ పరిశోధన అని అన్నారు. వందల మంది వ్యాసకర్తలను పరిచయం చేస్తూ ప్రామాణికత నాణ్యతపై నిర్మొహమాటంగా తెలిపారని అన్నారు. శూద్రులు చదవడం విప్లవం అయితే రచనలు చేయడం ప్రళయంగా చెప్పిన ఇనాక్ పరిశోధకులు నిరంతర మనన శీలి మధన శాలిగా ఉండాలని అన్నారు. జాన పద సాహిత్యం గ్రాంథిక సాహిత్యం అని మనుషులను విభజించినట్లు భాషను విభజించ వద్దనీ, జానపద సాహిత్యమే భాషా సంపదకు మూలమని ఇనాక్ స్పష్టం చేశారని వివరించారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన సభలో ఆచార్య కొలకలూరి ఇనాక్ ధన్యవాదాలు తెలిపారు. పాలకవర్గ సభ్యులు బండి శ్రీనివాస్ వందన సమర్పణ చేశారు.

17 నెలలుగా వేతనాలివ్వకుంటే ఎట్ల బతుకుతారు?

- గిరిజన కార్మికుల సమస్యలు పరిష్కరించండి : బి మధు
- కమిషనరేట్ ఎదుట సిఐటియు ధర్నా
- తొందరల్లోనే తొమ్మిది నెలల వేతనాలిస్తాం : అధికారులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

గిరిజన సంక్షేమ శాఖలోని అవుట్‌సోర్సింగ్ కార్మికులు 17 నెలలుగా వేతనాల్లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జీతాలివ్వకుంటే ఎలా బతుకుతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి.మధు ప్రశ్నించారు. వారు పస్తులుండాల్సిన పరిస్థితి నెలకొందని వాపోయారు. వందల కోట్ల రూపాయల ఆస్తులున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలిస్తూ గిరిజన కార్మికులకు మాత్రం 17 నెలలుగా ఇవ్వకపోవడమేంటని నిలదీశారు. వారి వేతనాల సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇదే విషయంపై మంగళవారం హైరాబాద్‌లోని గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట గిరిజన సంక్షేమ శాఖ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ అవుట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.. వారికి జీవో నెంబర్ 60 ప్రకారం రూ.15,600 వేతనం చెల్లించాలనీ, నేరుగా వారి ఖాతాల్లోనే వేయాలని కోరారు. క్యాటరింగ్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పిఎఫ్, ఇఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని విన్నవించారు. గిరిజన సంక్షేమం గురించి గొప్ప చెప్పుకుంటున్న మంత్రులు కార్మికుల వేతనాల సమస్యపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ చందనకు వినతిపత్రం అందజేశారు. సమస్య తీవ్రతను ఆమెకు వివరించారు. వేతనాలకు సంబంధించి రూ.13 కోట్ల బడ్జెట్ విడుదలైందనీ, తొమ్మిది నెలల వేతనాలు చెల్లించడానికి అవి సరిపోతాయని ఆమె హామీనిచ్చారు. చెక్కులను వెంటనే ఆర్థిక శాఖకు పంపిస్తున్నామని తెలిపారు. మిగిలిన పెండింగ్ వేతనాలనూ విడుదల చేసేలా చర్యలు తీసుకుంటామని భరోసానిచ్చారు. ధర్నాలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.బ్రహ్మాచారి, రాష్ట్ర నాయకులు చందా జలంధర్, రాము, లక్ష్మణ్, తిరుపతమ్మ, జయ, అనురాధ, జంపన్న, స్వరూప, సుగుణలక్ష్మి, ధనమ్మ, భద్రమ్మ, లక్ష్మి, కాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నోకియా ప్రతినిధులుతో చర్చిస్తున్న సిఎం

సిఎంను కలిసిన నోకియా ప్రతినిధులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జర్మనీకి చెందిన నోకియా ప్రతినిధి బందం భేటీ అయింది. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో నోకియా గ్లోబల్ హెడ్ మార్టిన్, సేల్స్ హెడ్ మ్యాక్స్, డైరెక్టర్ వెంకట్ తదితరులు మర్యాదపూర్వక కలిసారు. రాష్ట్రంలో నోకియా పెట్టుబడులు, విస్తరణ తదితర అంశాలపై వారు ఈ సందర్భంగా సీఎంతో చర్చించినట్టు సమాచారం. అలాగే ఇండియన్ పారాసైక్లింగ్ టీమ్ సభ్యులు సైతం ముఖ్యమంత్రిని కలిసారు. రాష్ట్రంలో పారా సైక్లింగ్ తీరు తెన్నులను ఆయనకు వివరించారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జర్మనీకి చెందిన నోకియా ప్రతినిధి బందం భేటీ అయింది. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో నోకియా గ్లోబల్ హెడ్ మార్టిన్, సేల్స్ హెడ్ మ్యాక్స్, డైరెక్టర్ వెంకట్ తదితరులు మర్యాదపూర్వక కలిసారు. రాష్ట్రంలో నోకియా పెట్టుబడులు, విస్తరణ తదితర అంశాలపై వారు ఈ సందర్భంగా సీఎంతో చర్చించినట్టు సమాచారం. అలాగే ఇండియన్ పారాసైక్లింగ్ టీమ్ సభ్యులు సైతం ముఖ్యమంత్రిని కలిసారు. రాష్ట్రంలో పారా సైక్లింగ్ తీరు తెన్నులను ఆయనకు వివరించారు.

జడ్‌పి చైర్మన్లకు కెసిఆర్ బుజ్జగింపులు

- ఎమ్మెల్యేలు పార్టీ మారినా మీరు ఉండాలని సూచన
- ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో లంచ్ మీటింగ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాజకీయాల్లో ఆపరేషన్ ఆకర్ష్ హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే అరుగురు ఎమ్మెల్యేలు కండువా మార్చగా అదే బాటలో మరికొంతమంది ఎమ్మెల్యేలు ఉన్నారనే ఊహాగానాల నేపథ్యంలో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిద్దుబాటు చర్యలకు దిగారు. గత వారం వరకు ఉమ్మడి జిల్లాల వారీగా ఎమ్మెల్యేలను బుజ్జగించిన కేసీఆర్.. తాజాగా జెడ్‌పి చైర్మన్లపై దృష్టిపెట్టారు. మంగళవారం 20 మంది జెడ్‌పి చైర్మన్లను కుటుంబ సమేతంగా సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవెల్లిలోని తన వ్యవసాయ క్షేత్రానికి పిలిపించుకుని వారితో కలిసి లంచ్ చేశారు. ఈ సందర్భంగా పార్టీ మారొద్దని వారిని బుజ్జగించినట్టు సమాచారం. ఒక వేళ ఎమ్మెల్యేలు పార్టీ మారినా మీరు పార్టీలోనే ఉండాలని, సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఎమ్మెల్యేలు అధికార పార్టీ వైపు క్యూ కడుతుంటే పలువురు ఎమ్మెల్సీలు సైతం ఇదే బాటలో ఉన్నారన్న ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. అయితే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల వలసలను నిలువరించలేమనే ఆలోచనకు కేసీఆర్ వచ్చారని, వారు ఎప్పుడైనా జంప్ కావొచ్చనే అంచనాలో భాగంగానే ద్వితీయ శ్రేణి నాయకులను బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యే పార్టీ మారితే పార్టీలో వారి స్థానం మీదేనని, రాబోయే ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం దక్కబోతున్నదని చెబుతున్నట్టు తెలుస్తోంది. కాగా, కేసీఆర్ తాజా ప్రయత్నం ఎలాంటి ఫలితాలను ఇస్తుందో చూడాలి.